30

# సత్సంగసభ్యులుగా మారుటకు మార్గము

ఆదిలో భగవంతుడు ఒక్కరే ఉన్నారు. ఏకైకుడగు భగవంతుడు తనలో నుండియే సమస్త సృష్టిని సృష్టించినారు. కావున సమస్త సృష్టికి భగవంతుడే తండ్రియై పరమతండ్రిగా ఉన్నారు. భగవంతునికి అన్యముగా ఏమీలేదు. అదే విధముగా శ్రీ శేషబాబుగారు తనలోని సత్యశక్తులతో, దేవతాశక్తులతో తనలోనుండియే సత్సంగమును సృష్టించినారు. దేహ సంబంధమైన నష్టములను లాభములుగా మార్చుట, బాహ్య అద్భుతములను చేయుటకంటే బుద్ధి, మనస్సులను సక్రమమార్గములోనికి మార్చుట గొప్పదైయున్నది. ఆత్మ సంస్కారములను మార్చుట, దైవీశక్తులను దేవతాశక్తులను ఆత్మలో ప్రవేశపెట్టుట అన్నింటికంటే చాలా గొప్పది అయివున్నది. ఆధ్యాత్మిక మార్గములో అత్యున్నత స్థాయిలగు గురువు, సద్గురువు, అవతారుని స్థాయిలో ఉన్నవారు మాత్రమే ఆత్మశక్తులను ప్రసాదించగల శక్తిని కలిగియుంటారు. ఆత్యున్నత ఆత్మశక్తి సంపన్నులగు శ్రీ గురుదేవులు తనలోని ఆత్మశక్తులను ఉదారముగా ఇతరులకు ప్రసాదించేవారు. ఆయనలోని ఆత్మశక్తులనే సత్సంగ సభ్యులందరికి అనుగ్రహించినారు. శ్రీ గురుదేవులు ఎల్లప్పుడూ తనలోని ఆత్మశక్తులను అందరికీ ప్రసాదించాలనే ఆశించెడివారు. ఇప్పటికీ అలాగే ఆశించుచున్నారు. ఇప్పుడు కూడా ఎవరైతే శ్రీ శేషబాబు గారిని గురువుగా అవతారునిగా నమ్మి వేడుకుంటారో వారికి ఖచ్చితముగా దైవీశక్తులను, దేవతాశక్తులను ప్రసాదిస్తారు. శ్రీ గురుదేవులు సృష్టించిన సత్సంగము ఇప్పటికీ, ఎప్పటికీ నిరాకారములో నిలిచియేయుంటుంది. ఎవ్వరైతే శ్రీ గురుదేవులను నమ్మకముతో కోరుకుంటారో వారిలో సత్సంగశక్తులు ప్రవేశించుట, వారు సత్సంగసభ్యులగుట ఇప్పుడు కూడా జరుగుతూనే ఉంటుంది "అడుగుడి మీకు ఇవ్వబడును, అడుగు ప్రతి వారికి ఖచ్చితముగా ఇవ్వబడుతుంది" అని బైబిలులో శ్రీ యేసుప్రభువు చెప్పియున్నారు. కావున మనము శ్రీ గురుదేవులను అడిగితే దైవీశక్తులను ఖచ్చితముగా ప్రసాదిస్తారు. అడుగుట అంటే నోటితో అడుగుట కాదు మనము అడుగుచున్న కోరిక మన ప్రవర్తనలో కనిపించుటయే అడుగుట అవుతుంది. కావున సత్సంగ సభ్యులలో ఆత్మశక్తులు పనిచేయుచున్నప్పుడు వారు ఎట్టి విధముగా

continue...

30

# సత్సంగసభ్యులుగా మారుటకు మార్గము

ఆదిలో భగవంతుడు ఒక్కరే ఉన్నారు. ఏకైకుడగు భగవంతుడు తనలో నుండియే సమస్త సృష్టిని సృష్టించినారు. కావున సమస్త సృష్టికి భగవంతుడే తండ్రియై పరమతండ్రిగా ఉన్నారు. భగవంతునికి అన్యముగా ఏమీలేదు. అదే విధముగా శ్రీ శేషబాబుగారు తనలోని సత్యశక్తులతో, దేవతాశక్తులతో తనలోనుండియే సత్సంగమును సృష్టించినారు. దేహ సంబంధమైన నష్టములను లాభములుగా మార్చుట, బాహ్య అద్భుతములను చేయుటకంటే బుద్ధి, మనస్సులను సక్రమమార్గములోనికి మార్చుట గొప్పదైయున్నది. ఆత్మ సంస్కారములను మార్చుట, దైవీశక్తులను దేవతాశక్తులను ఆత్మలో ప్రవేశపెట్టుట అన్నింటికంటే చాలా గొప్పది అయివున్నది. ఆధ్యాత్మిక మార్గములో అత్యున్నత స్థాయిలగు గురువు, సద్గురువు, అవతారుని స్థాయిలో ఉన్నవారు మాత్రమే ఆత్మశక్తులను ప్రసాదించగల శక్తిని కలిగియుంటారు. ఆత్యున్నత ఆత్మశక్తి సంపన్నులగు శ్రీ గురుదేవులు తనలోని ఆత్మశక్తులను ఉదారముగా ఇతరులకు ప్రసాదించేవారు. ఆయనలోని ఆత్మశక్తులనే సత్సంగ సభ్యులందరికి అనుగ్రహించినారు. శ్రీ గురుదేవులు ఎల్లప్పుడూ తనలోని ఆత్మశక్తులను అందరికీ ప్రసాదించాలనే ఆశించెడివారు. ఇప్పటికీ అలాగే ఆశించుచున్నారు. ఇప్పుడు కూడా ఎవరైతే శ్రీ శేషబాబు గారిని గురువుగా అవతారునిగా నమ్మి వేడుకుంటారో వారికి ఖచ్చితముగా దైవీశక్తులను, దేవతాశక్తులను ప్రసాదిస్తారు. శ్రీ గురుదేవులు సృష్టించిన సత్సంగము ఇప్పటికీ, ఎప్పటికీ నిరాకారములో నిలిచియేయుంటుంది. ఎవ్వరైతే శ్రీ గురుదేవులను నమ్మకముతో కోరుకుంటారో వారిలో సత్సంగశక్తులు ప్రవేశించుట, వారు సత్సంగసభ్యులగుట ఇప్పుడు కూడా జరుగుతూనే ఉంటుంది "అడుగుడి మీకు ఇవ్వబడును, అడుగు ప్రతి వారికి ఖచ్చితముగా ఇవ్వబడుతుంది" అని బైబిలులో శ్రీ యేసుప్రభువు చెప్పియున్నారు. కావున మనము శ్రీ గురుదేవులను అడిగితే దైవీశక్తులను ఖచ్చితముగా ప్రసాదిస్తారు. అడుగుట అంటే నోటితో అడుగుట కాదు మనము అడుగుచున్న కోరిక మన ప్రవర్తనలో కనిపించుటయే అడుగుట అవుతుంది. కావున సత్సంగ సభ్యులలో ఆత్మశక్తులు పనిచేయుచున్నప్పుడు వారు ఎట్టి విధముగా

continue...

మాయాతీతమైన, లోకాతీతమైన మహర్షుల వంటి ప్రవర్తనను కలిగియున్నారో అట్టి ప్రవర్తనను అలవరచుకొనుటకు మనము ప్రయత్నించాలి. అట్టి ప్రయత్నము మన ప్రవర్తనలో కనిపిస్తుంటే మనము అడుగుచున్నట్లుగా లెక్కలోనికి వస్తుంది. అప్పుడు శ్రీ శేషుబాబు గారు ఖచ్చితముగా మనకు ఆత్మశక్తులను ప్రసాదించి, మనలను సత్సంగసభ్యులుగా మారుస్తారు. మనమందరము నమ్మకముతో శ్రీ గురుదేవులను అడుగుట ద్వారా సత్సంగసభ్యులుగా మారునట్టి, ఆత్మాభివృద్ధిని పొందునట్టి మహాభాగ్యమునకు పాత్రులమగునట్లుగా మనందరిని మార్చుమని శ్రీ గురుదేవులనే ఆతృతతో ప్రార్ధన చేద్దాము.

